# పరిచర్యలో స్త్రీలు

ప్రభువైన యేసుక్రీస్తు సంఘంలో సగానికి పైగా స్త్రీలున్నారు అన్నది సామాన్యమైన విషయం. కనుక సంఘమనే శరీరంలో దైవాభిషేకం పొందిన స్త్రీల పాత్ర ఏమిటో అర్థం చేసుకోవడం ముఖ్యం. అనేక సంఘాలలో, పరిచర్యల్లోని పనులన్నింటిలో స్త్రీలు ఎక్కువ పని చేస్తుంటారు గనుక వారిని విలువైన పనివారిగా గుర్తించాలి.

అయినా స్త్రీల పాత్రలను గూర్చి సంఘంలోని అందరూ అంగీకరించరు. సంఘంలోని కొన్ని పనులకు మరి ముఖ్యంగా ప్రసంగించడానికి నాయకత్వానికి అంగీకరించరు. కొన్ని సంఘాలు సంఘకాపరులుగా స్త్రీలను అంగీకరించగా, ఎక్కువ సంఘాలు అంగీకరించవు. కొన్ని సంఘాల్లో స్త్రీలు ప్రసంగం చేయడం అంగీకరించగా, కొన్ని ఒప్పుకొనవు. కొన్ని సంఘాలైతే సంఘారాధనలో స్త్రీలు అసలు మాట్లాడ కూడదంటాయి.

ఈ అనంగీకారాలలో ఎక్కువ భాగం 1కొరింథీ 14:34-35; 1తిమోతి 2:11-3:7లో స్త్రీల పాత్రను గూర్చి పౌలు చేసిన వివిధ వివరణలను ఆధారం చేసుకొనే ఆంక్షలు విధించారు. మన అధ్యాయనానికి, మరిముఖ్యంగా ఈ అధ్యాయం ముగింపులో ఈ లేఖన భాగాలే ముఖ్య వివరణకు ఆధారం.

### ఆదినుండి

స్త్రీల పాత్రను గూర్చి లేఖన ప్రారంభ పుటనుండి ఏమి చెబుతొందో పరిశీలించి చూద్దాం. పురుషుల్లాగే స్త్రీలు కూడా దేవుని స్వరూపంలో సృజించబడ్డారు.

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజి0ంచెను (ఆది 1:27).

దేవుడు హవ్వను సృజించక ముందే ఆదామును సృజించాడని మనకు తెలుసు. పౌలు మాటలను బట్టి ఇది లేఖనాధారమైన సత్యం (1తిమోతి 2:3 చూడండి). సృష్టి క్రమాలలోని ప్రాధాన్యతను గూర్చిన పౌలు వివరణను పరిశీలించక ముందు ఆ వివరణలో స్త్రీలపై పురుషుని ఆధిక్యతను నిరూపించడం లేదు. మానవుల కంటె ముందు దేవుడు జంతువులను సృజించాడని మనకు తెలుసు (ఆది 1:24-28 చూడండి). కాని మనుష్యుల కంటె జంతువులు అధికారం గలవని ఎవరూ చెప్పరు.[52]

తన భర్తకు సహాయకురాలుగా స్త్రీ సృజించబడింది (ఆది 2:18 చూడండి). కనుక ఇది ఆమె తక్కువ తనాన్ని నిరూపించడం లేదు. కాని వైవాహిక స్థితిలో ఆమె పాత్రను ఇది

---

[52] దేవుడు ఆదామును సృజించిన తర్వాత అతని వలన పిల్లలను కనిన స్త్రీని దేవుడు సృజించాడని గనుక పురుషుడు ఆ తర్వాతనే పుట్టాడని గమనించాలి. 1 కొరంథీ 11:11-12లో పౌలు జ్ఞాపకం చేస్తున్నట్లుగా స్త్రీ ఆదామునుండి వచ్చింది, ప్రతి పురుషుడు స్త్రీనుండి పుట్టాడు. అట్లని పురుషుడు తమ తల్లుల కంటె తక్కువ వారని ఎవరూ వాదించకూడదు.

తెలియజేస్తుంది. దేవుడు పరిశుద్ధాత్మను మనకు సహాయంగా అనుగ్రహించాడు. కాని ఆయన మనకంటె ఏమాత్రం తక్కువ వాడు కాడు. దానికంటె పరిశుద్ధాత్మ మనకంటే గొప్పవాడు! తన భర్తకు సహాయకరంగా దేవుడు స్త్రీని సృజించాడన్న మాట పురుషులకు సహాయం కావాలని నిరూపిస్తుంది. పురుషుడు ఒంటరిగా వుండుట మంచిది కాదు అన్నమాట దేవుడే చెప్పాడు (ఆది 2:18 చూడండి). ఈ నిజం తమ భార్యలు తమకు సహాయంగా లేకుండా ఒంటరిగా వున్నప్పుడు పురుషులెంత నిస్సహాయులుగా వున్నారో చరిత్రలో లెక్కలేనన్ని సార్లు రుజువైంది..

మొదటి స్త్రీ తొలి పురుషుని మాంసం **నుండి** రూపించబడినదని ఆదికాండం మొదటి పుటలలో గమనిస్తాం. స్త్రీ లేక పురుషుడు కొంత కోల్పోయాడన్న వాస్తవాన్ని సూచించడానికి ఆమె అతని **నుండి** తీయబడినదని, అసలు వారిద్దరూ ఒక్కటేనని చెబుతోంది. అంతేగాక శారీరక ఐక్యత ద్వారా అంటే మళ్ళీ పున:సృష్టి చేయడానికే (సంతానాన్ని పొందడానికే గాక) గాక, ఒకరిపై మరొకరు ఆధారపడి ఉన్నారనడానికి నిదర్శనంగా ఒకరి కొకరు మళ్ళీ ఏకమై ఒకరియెడల ఒకరు ప్రేమను ప్రదర్శిస్తూ ఆనందించాలన్న ఉద్దేశ్యంతో దేవుడు వారిని వేరుచేశాడు

సృష్టిని గూర్చిన కథలోని ఈ పాఠాలు కూడా పురుషుడు స్త్రీకంటె, లేక స్త్రీ పురుషుని కంటె అధికం లేక ఒకరు మరొకరిపై ఆధిపత్యం చేయాలి అన్నదానికి వ్యతిరేకంగా వున్నాయి. వైవాహిక స్థితిలోను, పరిచర్యలోను స్త్రీలకు దేవుడు భిన్నమైన పాత్రలను రూపించాడు గనుక, క్రీస్తులో “పురుషుడు మరియు స్త్రీ” అన్న బేధం లేదు గనుక వారు పురుషులతో సమానం కాదు అన్న దానికి తావులేదు (గలతీ 3:28).

## పాత నిబంధనలోని పరిచర్యలో స్త్రీలు

ఈ శీర్షిక ఆధారంగా పాతనిబంధనలో దేవుడు తన ఉద్దేశ్యాలను నెరవేర్చుకోడానికి కొందరు స్త్రీలను ఎలా వుపయెగించుకొన్నాడో పరిశీలిద్దాం. పాతనిబంధన కాలంలో దేవుడు కొత్తనిబంధన కాలంలో తాను చేసినట్టే ప్రాథమికంగా పరిచర్య పనికి పురుషులను పిలిచాడని స్పష్టంగా తెలుస్తోంది. మోషే, అహరోను, యెహోషువ, యేసేపు, సమూయేలు, దానియేలుల కథలు పాతనిబంధన పుటల నిండుగా వున్నాయి.

అయినా కూడా, దేవుడు ఎవరినైనా తన యిష్ట ప్రకారం పిలిచి తన పనికి ఉపయోగించు కొంటాడనడానికి సాదృశ్యంగా అనేక మంది స్త్రీలున్నారు. తాను సిద్ధపరచిన స్త్రీలు ఏపనికి వారిని పిలిచాడో ఆ పనికి వారు తగిన వారే అవుతారు.

అలాంటి స్త్రీలెవరో ప్రత్యేకంగా చెప్పుకొనక ముందు, పాత నిబంధనలో గొప్పవాడైన ప్రతి వ్యక్తి ఒక స్త్రీకి పుట్టి పెంపకం ప్రోత్సాహముతో పైకి వచ్చిన వాడే యోకబెదు అనే స్త్రీ లేకపోతే మోషే వుండేవాడే కాదు (నిర్గ 6:20). లేక గొప్ప దైవజనులైన వారి తల్లులు లేకుంటే వారికా పేరు వస్తుందా. వారేకాదు తమ పిల్లలను ప్రభువు కొరకు పెంచాలన్న భారమైన బాధ్యతను దేవుడు స్త్రీలకు అనుగ్రహించాడు (2తిమోతి 1:5).

మోషే అహరోనులకు దేవుడు ఇచ్చిన తల్లి యోకెబెదు మాత్రమే కాదు, ఆమెతో

పాటు ఆయన ఒక స్త్రీని కూడా పిలిచాడు, ఆమె వారి సహోదరి మిర్యాము. ఆమె ప్రవక్తియే కాక ఇశ్రాయేలీయుల ఆరాధనకు నాయకురాలు (నిర్గ 15:20). మీకా 6:4లో మోషే, అహరోనులతో బాటు ఇశ్రాయేలీయులకు సమానమైన ఒక నాయకురాలిగా దేవుడు మిర్యామును లెక్కించాడు.

> ఐగుప్తు దేశమునుండి నేను మిమ్మును రప్పించితిని, దాస గృహములోనుండి మిమ్మును విమోచించితిని, ***మిమ్మును నడిపించుటకై మోషే అహరోను మిర్యాములను పంపించితిని*** (మీకా 6:4).

ఇశ్రాయేలీయుల నాయకత్వంలో మిర్యాముకు మోషే అంత ప్రబలమైన పాత్ర లేక పోయినా ఆమె ప్రవక్తినిగా దేవుని పక్షంగా మాట్లాడింది. ఆమె ద్వార చెప్పిన దేవుని సందేశాలు స్త్రీ చెప్పినవిగా గాక ఇశ్రాయేలీయులలో పురుషులు చెప్పినటు వంటివేనని భావించడం మంచిదని నా భావం.

## ఇశ్రాయేలీయులపై ఒక స్త్రీ న్యాయాధిపతి

ఇశ్రాయేలీయులలో దేవుడు లేపిన మరొక స్త్రీ నాయకురాలు దెబోరా. ఆమె న్యాయాధిపతుల కాలంలో ఇశ్రాయేలులో గిద్యోను, యెఫ్తా, సంసోనులు ఎలా న్యాయాధిపతులుగా వున్నారో, అలాగే ఆమె కూడా ఒక ప్రవక్తిగా జీవించింది. "తీర్పు చేయుటకై ఇశ్రాయేలీయులు ఆమె యొద్దకు వచ్చుచుండిరి" అని ఆమెను గూర్చి బైబిలు మనకు తెలియజేస్తోంది (న్యాయా 4:5). దానిని బట్టి ఆమె స్త్రీలకే గాక పురుషులకు కూడా నిర్ణయాలను తెలియజేస్తుండేది. దీనిలో పొరపాటు లేదు: ***పురుషులేం చేయాలో ఒక స్త్రీ చెప్పింది. ఆ పని చేయమని దేవుడు ఆమెను అభిషేకించాడు.***

నాయకత్వానికి దేవుడు పిలిచిన అనేకమంది స్త్రీలలాగే స్త్రీ నుండి దేవుని వాక్యాన్ని అంగీకరించడానికి సముఖత చూపని ఒక వ్యక్తిని దెబోరా ఎదుర్కొన్నది. అతని పేరు బారాకు. అతను కనాను సైన్యాధిపతియైన సీసెరాతో యుద్ధానికి వెళ్ళమన్న దెబోరా ఆదేశాలను సందేహించాడు. కనుక సీసెరాను చంపు ఘనత ఒక స్త్రీకి దక్కుతుందని ఆమె బారాకుతో చెప్పింది. ఆమె చెప్పినట్టే జరిగింది. యాయేలు అనే ఒక స్త్రీ గుడారపు మేకును నిద్రిస్తున్న సీసెరా కణతలలో దిగగొట్టి అతన్ని చంపింది. ఆమె పేరు లేఖనాలలో యిప్పటికీ జ్ఞాపకం చేసుకొంటున్నాం (న్యాయా 4అధ్యాయం చూడండి). బారాకు దెబోరాతో యుగళగీతం పాడడంతో ఆ కథ ముగుస్తుంది! కొన్ని పాటలు దెబోరా, యాయేలును గురించిన స్తుతులతో నిండివున్నాయి (న్యాయ 5వ అధ్యాయం). అలాంటి స్వానుభవంతో బారాకు "స్త్రీల పరిచర్యను" నమ్మాడు.

## మూడవ ప్రవక్త్రి

ప్రవక్తినిగా బహుగా గౌరవం పొందిన పాతనిబంధనలోని మూడవ స్త్రీ హుల్దా. బాధపడుతున్న యూదా రాజైన యోషీయాకు నమ్మదగిన ప్రవచన పరిజ్ఞానాన్ని, హెచ్చరికలను యిచ్చేటట్లు దేవుడు హుల్దాను ఉపయోగించుకొన్నాడు (2 రాజులు 22 అధ్యాయం చూడండి).

దేవుడు ఆమెను అలాంటి పరిచర్యలో ఒక క్రమమైన విధానంలో వాడుకొన్నాడు. లేకుంటే ఆమె చెప్పిన మాటల్లో యోషీయాకు అంత నమ్మకం వుండివుండేది కాదు.

అయితే దేవుడు మిర్యాము, దెబోరా, హుల్దాలకు బదులు పురుషులను ఎందుకు పిలువ లేదు?

ముగ్గురు స్త్రీలు చేసిన పనిని అంత నమ్మకంగా చేయడానికి దేవుడు పురుషులను పిలువగలడు. కాని ఆయన పురుషులను ఎందుకు పిలువ లేదో ఎవరికీ తెలియదు. దీనిబట్టి పరిచర్యకు దేవుడెవరిని పిలుస్తాడన్న విషయం వచ్చినప్పుడు ఆయనను ఒక మూసలో వుంచడానికి ప్రయత్నించక జాగ్రత్తపడాలి. పాతనిబంధనలో దేవుడు నాయకత్వపు పనులకు పురుషులను ఎంచుకొన్నా కొన్నిసార్లు ఆయన స్త్రీలను ఎంచుకొన్నాడు.

పాత నిబంధనలో ఎంచుకొన్న ముగ్గురు స్త్రీ పరిచారకులు ప్రముఖులైన ప్రవక్తినులే. పాతనిబంధనలో స్త్రీలను పిలువని కొన్ని పరిచర్యలున్నాయి. ఉదాహరణకు యాజకులుగా పిలువబడిన స్త్రీలెవరూ లేరు. అలా కొన్ని పరిచర్య పనులను చేయడానికి దేవుడు పురుషులకే ప్రత్యేకించాడు.

## కొత్తనిబంధనలోని పరిచర్యలో స్త్రీలు

కొత్త నిబంధనలో కూడా దేవుడొక స్త్రీని ప్రవక్తినిగా పిలవడం ఆసిక్తిని కలిగిస్తుంది. యేసు కొద్ది రోజులు శిశువుగా వున్నప్పుడు అన్నా అనే ఆమె ఆయనను గుర్తించి ఆయన మెస్సీయత్వాన్ని ప్రకటించడం మొదలు పెట్టింది:

> మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక **ప్రవక్తి** యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి బహుకాలము గడిచినదై, యెనుబది నాలుగు సంవత్సరములు విధవరాలైయుండి దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్ళు సేవచేయుచుండెను. ఆమెకూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెను (లూకా 2:36-38).

"యెరూషలేము విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందరితో" యేసును గురించి అన్నా మాట్లాడింది. వారిలో పురుషులు కూడా వున్నారు. అలా స్త్రీ అయిన అన్నా క్రీస్తును గూర్చి పురుషులకు కూడా బోధించింది.

క్రొత్తనిబంధనలో ప్రవచన వరంతో దేవుడు వాడుకొన్న కొందరు స్త్రీలున్నారు. యేసు తల్లియైన మరియ కూడా ఆ బృందంలో వుంది (లూకా 1:46-55). మరియ ప్రవచన మాటలు సంఘారాధనలో చదువుతున్నప్పుడల్లా, ఒక స్త్రీ సంఘానికి బోధిస్తోంది అని అంటారు (దేవుడు తన కుమారుని ఈ లోకంలోనికి పంపించడానికి ఒక స్త్రీని సాధనంగా వాడుకొని స్త్రీతత్వాన్నే గౌరవించాడు. ఆయన ఈ కార్యానికి అనేక ఇతర పద్ధతులను ఉపయోగించుకొనగలడు).

దేవుడు తన ఆత్మను కుమ్మరించినప్పుడు ఇశ్రాయేలులోని కుమారులు, **కుమార్తెలు** ప్రవచిస్తారని దేవుడు యోవేలు ద్వారా ముందుగానే ప్రవచించాడు (యోవేలు 2:28). నూతన నిబంధనా దైవ విధానానికి యోవేలు ప్రవచనం తప్పక అన్వయిస్తుందని పేతురు స్థిరపరిచాడు (అపొ 2:17).

సువార్తికుడైన ఫిలిప్పుకు ప్రవక్తినులైన నలుగురు కుమార్తెలు వున్నారని అపొ 21:8-9 వివరిస్తోంది.

సంఘకూడికలలో స్త్రీలు ప్రవచిస్తునట్టు పౌలు వ్రాశాడు (1 కొరింథీ 11:5). ఆ సందర్భాన్ని బట్టి అక్కడ పురుషులు కూడా వున్నారని స్పష్టంగా తెలుస్తోంది.

దేవుడు స్త్రీలను ప్రవక్త్రినులుగా ప్రవచించు వారిగా ఉపయోగించుకొన్న లేఖన ఉదాహరణలన్నింటిని బట్టి దేవుడు లాంటి పరిచర్యలకు ఉపయోగించుకొంటాడు అన్న ఆలోచనను మూసిపెట్టడం మంచిది కాదు! అంతేగాక స్త్రీలు దేవుని పక్షంగా పురుషులకు ప్రవచించలేరు అని ఆలోచింపజేసే అంశమేదీ లేదు.

## సంఘకాపరులుగా స్త్రీలు

సంఘకాపరులుగా స్త్రీలు సేవచేయడాన్ని గురించిన సంగతేమిటి? సంఘకాపరి, సంఘపెద్ద, అధ్యక్షులుగా పనులు పురుషులే చేయాలని దేవుని ఉద్దేశ్యమని స్పష్టంగా తెలుస్తుంది.

> ***ఎవడైనను*** అధ్యక్ష్య పదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించు చున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ***ఏకపత్నీ*** పురుషుడును అయివుండాలి (1తిమోతి 3:1-2).
>
> నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. ***ఎవడైనను*** నిందారహితుడును, ఏకపత్నీపురుషుడును అయివుండాలి (తీతు 1:5-6).

ఇలాంటి పనులు స్త్రీలు చేయకూడదని పౌలు నొక్కిచెప్పలేదు. కనుక మనం కూడా వారు చేయవల్సిన పనులను గూర్చి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. నేడు ప్రపంచ వ్యాప్తంగా సంఘకాపరులు, సంఘపెద్దలు, అధ్యక్షులుగా చాలా వుపయోగకరంగా పనిచేస్తున్న స్త్రీలు అధిక సంఖ్యలోనేవున్నారు. అయినా వారి సంఖ్య అల్పమైనదే. దేవుని రాజ్య ఉద్దేశ్యాలు వివేకంగా జరగడానికి, లేక యోగ్యులైన పురుషనాయకత్వం కొరవడినప్పుడు ఈ పాత్రలను నిర్వహించడానికి దేవుడు అరుదుగా స్త్రీలను పిలుస్తాడు. క్రీస్తు శరీరమైన సంఘంలో నేడు సంఘకాపరులుగా వున్న స్త్రీలను, లేఖనాధారంగా పరిచర్యలో స్త్రీలకు తగిన ఇతరపనులకు అనగా ప్రవక్త్రినిగా మొదలైన పనులకు దేవుడు వారిని పిలిచివుండవచ్చు. కాని ప్రస్తుత సంఘ ఏర్పాటులో సంఘ కాపరుల పాత్రను పోషించడానికి అనుమతిస్తున్నారు.

సంఘకాపరి, సంఘపెద్ద, అధ్యక్షపనులు పురుషులకే ఎందుకు ప్రత్యేకించబడ్డాయి?

ఆ పనుల కర్తవ్యతా బాధ్యతలను అర్థం చేసుకుంటే ఆ ప్రశ్నకు జవాబు అర్థం అవుతుంది. సంఘ కాపరి, సంఘపెద్ద, అధ్యక్షపదవికి అవసరమైన ఒక లేఖనావసరత ఏమిటంటే:

> సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? (1తిమోతి 3:4-5).

కొత్త నిబంధనలో పెద్ద ఒక చిన్న గృహసంఘాన్ని పర్యవేక్షించడాన్ని మనం అర్థం చేసుకోగలిగినప్పుడు పైచెప్పుకొన్న అవసరత పూర్తి అర్థాన్ని యిస్తుంది. అతని పాత్ర ఒక కుటుంబాన్ని పర్యవేక్షిస్తున్న తండ్రి పాత్ర వంటిది. ఈ విధానం సంఘకాపరిగా పురుషుడు ఎందుకవసరమో అర్థం చేసుకోడానికి సహాయపడుతుంది! కుటుంబానికి భార్య గాక భర్త పెద్దగా లేక యజమానిగా వుంటాడు గనుక సంఘ పని కూడా కుటుంబ ఏర్పాటుకు దగ్గరగా వుంటుంది గనుక సంఘకాపరిగా పురుషుడు వుండాలన్నది దేవుని ఏర్పాటు.

## అపొస్తలులగా స్త్రీలు

స్త్రీలు దేవుని పిలుపు వుంటే ప్రవక్త్రినులుగా సేవ చేయవచ్చునని తెలుసుకొన్నాం. మరి ఇతర పరిచర్యల విషయం ఏమిటి? దేవుని రాజ్యం కోసం పరిచర్యలో సేవచేసిన అనేకమంది స్త్రీలను పౌలు అభినందించినట్టు రోమా 16లో చూస్తాం. ఆ భాగం చదివితే ఈ విషయంలో మన మెంతో తెలుసుకోగలుగుతాం. ఆ జాబితాలో ఒకరిని అపొస్తలురాలని కూడా పౌలు వివరించాడు. ఈ క్రింది మూడు బైబిలు భాగాలలో వారి పేర్లున్నాయి.

> కెంక్రేయలో వున్న సంఘపరిచారకురాలగు **ఫీబే** అను మన సహోదరిని, పరిశుద్ధులకు తగినట్టుగా ప్రభువు నందు చేర్చుకొని ఆమెకు మీ వలన కావలసినది ఏదైన ఉన్నయెడల సహాయము చేయవలెనని ఆమెను గూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను, ఆమె అనేకులకును నాకును సహాయురాలై యుండెను (రోమా 16:1-2).

ఫీబే ఏ పరిచర్యను నెరవేర్చిందో మనకు తెలియదు కాని, పౌలు గొప్పగా ఆమెను గూర్చి చెప్పాడు. “కెంక్రేయలో వున్న సంఘపరిచారకురాలు” అని పౌలు ఆమెను సంబోధించాడు. అంతేకాక “అమె అనేకులకును నాకును సహాయకురాలని” చెప్పాడు. ప్రభువు కోసం ఆమె ఏంచేస్తున్నా అది రోమాలోని సంఘమంతటికీ అన్వయిస్తుంది అని పౌలు చెప్పడం గుర్తించదగిన విషయం.

తర్వాత మనం ప్రిస్కిల్లను గూర్చి చదువుతాం. ఆమె తన భర్తయైన అకులతో చేసిన పరిచర్యలను అన్యులున్న సంఘాలన్నీ గుర్తించి వారిని అభినందించాయి.

> క్రీస్తు యేసునందు నా జతపనివారైన **ప్రిస్కిల్లకును**, అకులకును నా వందనములు చెప్పుడి. వారు నా ప్రాణముకొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న

సంఘమునకును వందనములు చెప్పుడి; నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘములవారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు. ఆసియలో క్రీస్తును ప్రథమఫలమైయున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు. మీ కొరకు బహుగా ప్రయాసపడిన **మరియకు** వందనములు నాకు బంధువులును నా తోడి ఖైదీలునైన అంద్రొనీకుకును, యూనీయకును వందనములు; వీరు అపొస్తలులలో ప్రసిద్ధి కెక్కినవారై, నాకంటె ముందుగా క్రీస్తునందున్నవారు (రోమా 16:3-7).

యూనీయను గూర్చి "ఇతడు అపొస్తలులలో ప్రసిద్ధి కెక్కిన వారు" అని అతడు అపొస్తలులు మాత్రమే అయినా అతని గూర్చి ఆ విధంగా అనుకోవటం ఎంతైన సమంజసం. యూనీయ అన్న అనువాదం సరైనదైతే ఆమె అపొస్తురాలు. ప్రిస్కిల్ల, మరియలు ప్రభువు కోసం పనిచేసిన వారు.

ప్రభువునందు నాకు ప్రియుడగు అంప్లీయతునకు వందనములు. క్రీస్తునందు మన జత పనివాడగు ఊర్బానుకును నా ప్రియుడగు స్టాకునకును వందనములు. క్రీస్తు నందు యోగ్యుడైన అపెల్లెకు వందనములు. అరిస్టొబూలు ఇంటివారికి వందనములు. నా బంధువుడగు హెరోదియోనుకు వందనములు. నార్కిస్సు ఇంటి వారిలో ప్రభువునందు వున్నవారికి వందనములు. ప్రభువునందు ప్రయాసపడు **త్రుపైనాకును త్రుఫోసాకును** వందనములు. ప్రియురాలగు **పెర్సిసునకు** వందనములు, ఆమె ప్రభువునందు బహుగా ప్రయాసపడెను. ప్రభువునందు ఏర్పరచబడిన రూపునకు వందనములు; ***అతని తల్లికి వందనములు, ఆమెనాకును తల్లి***. ఆసుంక్రితుకును, ప్లెగోనకును, హెర్మేకును, పత్రొబకును, హెర్మాకును వారితో కూడనున్న సహోదరులకును వందనములు. సిలొలొగుకును, ***యూలియాకును***, నేరియకును, ***అతని సహోదరికిని***, ఒలుంపాకును వారితోకూడ ఉన్న పరిశుద్ధులకందరికిని వందనములు (రోమా 16:8-15).

దీనిని బట్టి పరిచర్యలో స్త్రీలు పనివారిగా వుండవచ్చునని స్పష్టమవుతోంది.

## ఉపదేశకులుగా స్త్రీలు

స్త్రీ ఉపదేశకుల విషయం, ఇలాంటి వారెవరిని గూర్చి కొత్తనిబంధన చెప్పలేదు. అట్లని పురుషులను కూడా ఉపదేశకులుగా పిలిచినట్లు బైబిలు వివరించలేదు. అకుల భార్యయైన ప్రిస్కిల్ల (పైన చెప్పుకొన్నట్టు) కొద్దిగా ఉపదేశించింది. ఉదాహరణకు ఎఫెసులో అపొల్లో అసంపూర్ణమైన సువార్తను బోధించడం ప్రిస్కిల్ల, అకులలు విన్నప్పుడు వారు "అతని

(అపొల్లోను) చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి" (అపొ 18:26). పురుషుడైన అపొల్లోకు ఉపదేశించడంలో ప్రిస్కిల్ల తన భర్తకు సహాయం చేసిందన్న విషయం ఎవరికీ చర్చనీయాంశం కాదు. అంతేగాక ప్రిస్కిల్ల, అకులను గూర్చి "వారి ఇంటనున్న సంఘము" అని పౌలు రెండు సార్లు వారిని గూర్చి వ్రాశాడు (రోమా 16:3-5; 1కొరింథీ 16:19). ఇంకా ఆయన వారిని గూర్చి "క్రీస్తుయేసు నందు నా జతపనివారు" అని చెప్పాడు (రోమా 16:3). ప్రిస్కిల్ల తన భర్తతో కలసి పరిచర్యలో చురుకుగా పాల్గొన్నదనడంలో చిన్న సందేహంవుంది.

## పురుషులకు బోధించమని యేసు ఎప్పుడు చెప్పాడు

సంఘంలో స్త్రీలు మౌనంగా వుండాలని, పురుషులకు వారు బోధించకూడదని పౌలు చెప్పిన మాటలను పరిశీలించక ముందు ఆ మాటలకు సరితూచుటకు మనకు సహాయపడే మరో లేఖన భాగాన్ని పరిశీలించిచూద్దాం.

యేసు పునరుత్థానుడైనప్పుడు ఆ విషయాన్ని యేసు శిష్యులకు తెలియజేసే పనికి దేవదూత ముగ్గురు స్త్రీలకు అప్పగించాడు. యేసు మృతులలో నుండి లేచాడు. వారికి ఆయన గలిలయలో ప్రత్యక్షమవుతాడని శిష్యులతో చెప్పమని ఆ స్త్రీలకు చెప్పాడు దేవదూత. అంతేకాదు, అది జరిగిన కొంచెం సేపటి తర్వాత యేసు ఆ స్త్రీలకే ప్రత్యక్షమై శిష్యులను గలిలయకు వెళ్లమని చెప్పమని వారికి చెప్పాడు (మత్తయి 28:1-10; మార్కు 16:1-7).

మొదటిగా యేసు స్త్రీలకు కనిపించి, ఆ తర్వాత పురుషులకు కనిపించాలని యేసు అనుకొన్న విషయం ముఖ్యమైనదని నేననుకొంటున్నాను. రెండవది, స్త్రీలు పురుషులకు చెప్పడం ప్రధానంగా నైతికంగా తప్పు అయితే తన పునరుత్థానాన్ని గూర్చి నిజంగా అంత ముఖ్యమైన సమాచారాన్ని యేసు తానే శిష్యులతో చెప్పివుండే వాడు అని అనుకోవచ్చు ఎవరైనా (ఆ తర్వాత అయనే ఆ పని చేశాడు). ఈ వాస్తవాన్ని గూర్చి అంటే చాలా ముఖ్యమైన ఈ సత్యాన్ని గూర్చి ఆధ్యాత్మిక హెచ్చరికలను పురుషులకు చెప్పమని స్త్రీలకు సూచించడాన్ని గూర్చి ఎవరూ కాదని వాదించలేరు.

## సమస్యలతో కూడిన భాగాలు

పరిచర్యలో స్త్రీల పాత్రలను గూర్చి బైబిలు వివరణను గూర్చిన కొంత అవగాహన యిప్పుడు మనకున్నది. పౌలు రచనలలో ''సమస్యల భాగాలను'' మనం బాగానే వివరించగలమిప్పుడు. సంఘంలో స్త్రీలు మౌనంగావుండాలన్న ఆయన మాటలను మొదట పరిశీలిద్దాం.

స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను, వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచ్నుది. వారు ఏమైనను నేర్చుకొనగోరినియెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను; సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము (1కొరింథీ 14:34-35).

కొందరు అనేక కారణాలను కలిపి, ఇవి పౌలు చెప్పిన అసలైన ఉపదేశాలా, లేక కొరింథీయులు ఆయనకు వ్రాసిన వాటిలోని వివరణ? అని ప్రశ్నిస్తారు. కొరింథీయులు ఆయనకు

వ్రాసిన పత్రికల్లో వారడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించి జవాబులు వ్రాస్తున్నట్టు ఈ పత్రిక రెండో భాగంలో స్పష్టంగా వుంది(1కొరింథీ 7:1, 25; 8:1; 12:1; 16:11, 12).

దీనితోబాటు సంఘాలలో స్త్రీలు మౌనంగా వుండాలన్న కొరింథీయుల సిద్ధాంతాన్ని గూర్చి ఏమిచేయాలో ఆ తర్వాత వచనంలో పౌలు వ్రాశాడు:

> దేవుని వాక్యము మీ యొద్ద నుండియే బయలువెళ్లెనా? మీయొద్దకు మాత్రమే వచ్చెనా? (1కొరింథీ 14:36).

ఈ రెండు విధాలైన ప్రశ్నలతో పౌలు తీవ్రంగా వారిని ప్రశ్నిస్తున్నాడు. ఆ రెండు ప్రశ్నలకు సమాధానం "కాదు" అనే వస్తుంది. దేవుని వాక్యానికి కొరింథీయులు ఆద్యులు కారు, లేక దేవుడు తన వాక్యం వారికి మాత్రమే యివ్వలేదు. కొరింథీయులలోని గర్వానికి వారిని గద్దించేందుకు ఆ ప్రశ్నలు వేశాడని స్పష్టమవుతోంది. ఆ రెండు వచనాలకు పౌలు ప్రతిస్పందన అదే అయితే దాన్ని  అనుసరించి ఆయన యిలా వ్రాశాడు. "మీరెవరని మీరనుకొంటున్నారు? తన వాక్యాన్ని మాట్లాడే వారిగా దేవుడెవరిని ఉపయోగించు కొంటాడని మీరెప్పటినుండి తీర్పు చెబుతున్నారు? తన కిష్టమైతే దేవుడు స్త్రీలను తన సేవకు ఉపయోగించుకొంటాడు. కనుక వారిని మౌనంగా వుండమని మీరనడం బుద్ధిహీనతే" అని ఆ తర్వాత వచనాల భావం.

సంఘాలలో స్త్రీలు మౌనంగా వుండకుండా ప్రవచించడానికి తగిన సరైన విధానాన్ని వారికేం అవసరమో దానిని పౌలు యిప్పటికే అదే పత్రికలో వ్రాసిన దానిని గూర్చి మనం ఆలోచిస్తే పై వివరణ సమంజసంగానే కనిపిస్తుంది (1కొరింథీ 11:5 చూడండి). అంతేగాక, వాటి తర్వాత ఆలోచించాల్సిన కొన్ని వచనాలను చూస్తే స్త్రీలతో సహా కొరింథీయులందరూ[53] "ప్రవచించుటకు ఆసక్తితో అపేక్షించుడి" అని హెచ్చరిస్తున్నాడు (1కొరింథీ 14:39). అలా పౌలు స్త్రీలు సంఘకూడికలలో మౌనంగా వుండాలన్న ఆంక్ష విధిస్తే 1కొరింథీ 14:34-35లో తాను చెప్పిన దానికి తానే వ్యతిరేకిస్తున్నట్టుగా అనిపిస్తుంది.

## ఇతర అవకాశాలు

1 కొరింథీ 14:34-35 లోని స్త్రీలు మౌనంగా వుండాలన్న మాటలు పౌలు చెప్పినవే అని మనం కొంచెం సేపు ఊహిస్తే ఆ మాటలను బట్టి ఆయనేమి చెబుతున్నాడో మనం ఎలా వివరించాలి?

ఇదే పత్రికలో స్త్రీలు సంఘ సమావేశాలలో బహిరంగంగా ప్రార్థించవచ్చు, ప్రవచించవచ్చు అని చెప్పిన పౌలు మళ్ళీ స్త్రీలు మౌనంగా వుండాలని ఎందుకు చెబుతున్నాడని ఆశ్చర్యం కలుగుతుంది.

స్త్రీలు పురుషులతో మాట్లాడేటట్లు దేవుడు ఉపయోగించుకొన్నాడని యిప్పటికే మనం చెప్పుకొన్న సందర్భాలే కాక యింకా బైబిల్లోని సందర్భాలు పౌలుకు తెలుసు. స్త్రీలను

[53] పౌలు "సహోదరులు" అన్న సంబోధన కొరింథీలోని పురుషులకు మాత్రమే గాక సంఘమంతటికిని ఉద్దేశించింది. ఈ పదాన్ని ఆయనే పత్రికలో 27 సార్లు ప్రయోగించాడు. అన్ని సార్లు సంఘమంతటినీ ఈ విధంగానే సంబోధించాడు.

మాట్లాడేటట్లు తరచుగా దేవుడు అభిషేకించగా పౌలు వారిని పూర్తిగా మౌనంగా వుండాలని ఎందుకంటున్నాడు?

సంఘం కూడుకొన్నప్పుడు స్త్రీలు పూర్తిగా మౌనంగా వుండాలన్నది పౌలు ఉద్దేశ్యం కాదని సామాన్య జ్ఞానంతో తెలుసుకోవచ్చు. ఆది సంఘం గృహాలలో కలుసుకొని కలసి భోజనం చేశారన్న సంగతిని జ్ఞాపకం చేసుకోండి. ఆ సమావేశంలో ప్రవేశించిన దగ్గరనుండి అక్కడినుండి వెళ్లిపోయేంత వరకు స్త్రీలు పూర్తి మౌనంగా వుండాలని మనం అనుకోవాలా? అందరూ కలసి చేసే ఆ భోజనం తయారుచేసేప్పుడు, లేక తినేప్పుడు వారు మాట్లాడ కూడదనా? అక్కడున్న సమయంలో తమ పిల్లలతో కూడా ఏమీ చెప్పకూడదా? ఆ ఆలోచనే అసందర్భంగావుంది.

"ఇద్దరు ముగ్గురు నానామమున ఎక్కడ కూడి యుందురో" అక్కడ వారి మధ్య ఆయన వున్నాడు (మత్తయి 18:20) అన్న వాగ్దానం ప్రకారం ఇద్దరు ముగ్గురు ఆయన నామమున చేరితే అది సంఘ సమావేశం అవుతుంది. అలాంటప్పుడు ఇద్దరు స్త్రీలు యేసు నామమున ఒక చోట కూడినప్పుడు వారొకరితో ఒకరు మాట్లాడుకో కూడదా?

1 కొరింథీ 14:34-35 లోని హెచ్చరిక పౌలు చెప్పినదే అయితే వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోకూడదు. అయితే ఇక్కడ ఆయన సంఘాలలోని క్రమంలోగల ఒక చిన్న సమస్యను ఉద్దేశించి మాత్రమే చెబుతున్నాడు. కొందరు స్త్రీలు ఒకవిధంగా క్రమం తప్పిన కొన్ని ప్రశ్నలు అడుగుతున్నారు. సమావేశమంతటిలో  స్త్రీలు పూర్తిగా మౌనంగా వుండాలన్నది పౌలు ఉద్దేశ్యం కాదు. దానికంటె ఇంతకు ముందు ప్రవక్తలకు చేసిన ఇలాంటి హెచ్చరికలే స్త్రీలకు అన్వయించి వారు కూడిక ఆద్యంతం మౌనంగా వుండాలని పౌలు ఉద్దేశ్యం.

> అయితే కూర్చున్న మరి యొకనికి ఏదైనను బయలు పరచబడిన
> యెడల మొదటివాడు మౌనముగా ఉండవలెను (1కొరింథీ 14:30).

ఈ సందర్భంలో "మౌనముగా వుండవలెను" అంటే "తాత్కాలికంగా మాట్లాడ కుండ మౌనంగా వుండమని" అర్థం.

భాషలు మాట్లాడినప్పుడు దానికి వివరణ చెప్పగల వారు ఆ కూడికలో లేకుంటే భాషలలో మాట్లాడే వారు ఇక మాట్లాడక మౌనంగా వుండాలని కూడా పౌలు హెచ్చరించాడు.

> అర్థము చెప్పువాడు లేనియెడల అతడు సంఘములో మౌనముగా
> ఉండవలెను గాని, తనతోను దేవుని తోను మాటలాడుకొనవచ్చును
> (1 కొరింథీ 14:28).

అలాంటి వారిని కూడిక సమయమంతటిలో పూర్తిగా మౌనంగా వుండాలని పౌలు హెచ్చరిస్తున్నాడా? లేదు. వారు భాషలలో మాట్లాడినప్పుడు దాని అర్థం చెప్పేవారు లేరు గనుక వారి భాషలను గౌరవించి మౌనంగా వుండమని పౌలు హితవు చెబుతున్నాడు. "సంఘంలో మౌనంగా వుండవలెను" అన్న పౌలు మాటలను గమనిస్తే, 1కొరింథీ 14:34-35లోని స్త్రీలకు ఈ వుద్దేశంతోనే మౌనంగా వుండమని చెబుతున్నాడు. కాగా "కూడిక అంతటిలో మౌనంగా వుండవలెను" అని భాషలలో మాటలాడే వారితో అన్న మాటలను స్త్రీలకు అన్వయించి ఎందుకు

చెప్పాలి?

చివరిగా, ఈ లేఖనభాగంలో పౌలు ***స్త్రీలందరిని*** వుద్దేశించి చెప్పడంలేదు. ఆయన మాటలు వివాహమైన స్త్రీలకు మాత్రమే అన్వయిస్తాయి. ఎందుకంటే వారికేమైనా ప్రశ్నలుంటే, "వారు ఏ మైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను"[54] గనుక వారు కూడికలో మాట్లాడకూడదు. ఈ సమస్య కొంతవరకు లేదా సమస్యంతా కూడా వారు తమ భర్తలనేగాక ఇతర పురుషులను కూడా అడుగుతుండటం వలన వచ్చింది. ఇది అంత సరైన పద్ధతి కాదు. అది వారి భర్తలపట్ల కొంత అగౌరవాన్ని, అవిధేయతను ప్రదర్శించినట్టే అవుతుంది. పౌలు చెప్పే సమస్య అదే అయితే ఆదికాండం మొదట్లో చెప్పినట్లు స్త్రీలు తమ భర్తలకు లోబడి వుండాలని ధర్మశాస్త్రం అనేక విధాలుగా చెబుతున్న ఈ వాస్తవం మీద పౌలు తన వాదనను ఎందుకు ఆధారం చేసుకొన్నాడు (1కొరింథీ 14:34).

క్లుప్తంగా చెప్పుకుంటే - 1కొరింథీ 14:34-35 లో స్త్రీలు మౌనంగా వుండాలని పౌలు నిజంగా హెచ్చరిస్తుంటే అది వివాహమైన స్త్రీలు అసందర్భమైన సమయాలలో లేక ఒక విధంగా తమ భర్తలకు అగౌరవం కలిగించే ప్రశ్నలను అడగకుండ వారు మౌనంగా వుండాలని వారికి అన్వయించే విధంగా ఆ మాటలన్నాడు. అలాగాకపోతే వారు కూడికలలో ప్రార్థించవచ్చు, ప్రవచించవచ్చు, మాట్లాడవచ్చు.

## ఇతర సమస్యాత్మకమైన లేఖనభాగం

చివరిగా, పౌలు తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలోని "రెండో సమస్యాభాగానికి" వచ్చాం.

> స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండ వలసినదేగాని, ఉపదేశించుటకైనను, పురుషునిమీద అధికారమును చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? మరియు ఆదాము మోసపరచబడలేదుగాని, స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను (1 తిమోతి 2:11-14).

దేవుని ఉద్దేశ్యాన్ని స్త్రీపురుషులకు ఉపయుక్తంగా బోధించిన నలుగురు ప్రవక్త్రినులైన మిర్యాము, దెబోరా, హుల్దా, అన్నాలను గురించి పౌలుకు తప్పక తెలిసివుంటుంది. ఇశ్రాయేలీయుల స్త్రీపురుషులపై న్యాయాధిపతిగా దెబోరా కొంత అధికారాన్ని అమలు చేసి వుంటుందని కూడా పౌలుకు తెలుసు. పెంతెకోస్తు రోజున దేవుడు తన ఆత్మను కుమ్మరించిన సంగతి, మరిముఖ్యంగా చివరి దినాలలో యోవేలు ప్రవచనం నెరవేరునట్లు **కుమారులు, కుమార్తెలు** దేవుని వాక్యాన్ని ప్రవచించునట్లు సర్వశరీరుల మీద ఆయన తన ఆత్మను

---

[54] గ్రీకు భాషలో స్త్రీలకు మరియు భార్యలకు లేక పురుషునికి మరియు భర్తకు వేర్వేరు పదాలు లేవు. కనుక రచయిత వ్రాసే సందర్భాన్ని బట్టి అతడు స్త్రీ పురుషులను లేక భార్యాభర్తలను ఉద్దేశించి చెబుతున్నాడో నిర్ణయించుకోవాలి. ఈ భాగంలో భార్యలు యింటి దగ్గర భర్తల నడిగి తెలుసుకోవాలని చెబుతున్నాడు.

కుమ్మరిస్తాడన్న విషయం కూడా పౌలుకు తెలుసు. తన సందేశాన్ని పురుషులైన తన అపొస్తలులకు తెలియజేయమని యేసు కొందరు స్త్రీలను పంపించిన సంగతి పౌలుకు తెలుసు. స్త్రీలు సంఘకూడికలలో ప్రార్థించవచ్చు, ప్రవచించవచ్చు అని తాను కొరింథీ సంఘానికి వ్రాసిన మాటలు ఆమోదయోగ్యమైనవని కూడా పౌలుకు తెలుసు. కొరింథీయులలో ఎవరైనా పరిశుద్ధాత్మ నుండి ఏదైనా ఉపదేశం పొందితే దానిని సంఘమంతటితో పంచుకోవాలని ఆయన వారికి చెప్పిన సంగతి కూడా పౌలుకు జ్ఞాపకం వుండివుంటుంది (1 కొరింథీ 14:26). అయితే తిమోతికి ఈ మాటలను పౌలు ఏ ఉద్దేశ్యంతో వ్రాశాడు?

తన ఈ హెచ్చరికకు ఆధారంగా ఆదికాండము నుండి రెండు వాస్తవాలను పౌలు చెబుతున్నట్లు గమనించవచ్చు. 1. హవ్వకంటే ముందు ఆదాము సృజించబడ్డాడు మరియు 2. ఆదాము కాక స్త్రీ మోసగించబడి ఆజ్ఞను అతిక్రమించి అపరాధం చేసింది. మొదటి వాస్తవం భార్యాభర్తల మధ్య సరైన సంబంధాన్ని స్థిరపరుస్తుంది. సృష్టి క్రమం వివరిస్తునట్టు భర్త శిరస్సుగా వుండాలి. ఈ విషయాన్ని పౌలు మరోచోట బోధించాడు (1కొరింథీ 11:3; ఎఫెసీ 5:23-24).

పౌలు చెబుతున్న రెండో విషయములో స్త్రీలు పురుషులకంటె చాలా సులభంగా మోసపోతారన్న అర్థముతో చెప్పలేదు, ఎందుకంటే వారు అంత బలహీనులు కారు. వారంత బలహీనులు కారని ఆయన ఉద్దేశ్యం. క్రీస్తు సంఘంలో పురుషులకంటె స్త్రీల సంఖ్య అధికం, గనుక స్త్రీల కంటే పురుషులే మోసపోయే అవకాశం వుందని వాదించ వచ్చు. దానికంటే కూడా కుటుంబంలో దేవుడు ఉద్దేశించిన క్రమాన్ని అశ్రద్ధ చేయడం వలన సాతాను ప్రవేశాన్ని సంపాదించాడు అని ఈ రెండో సత్యం తెలియజేస్తోంది. అసలు మానవుల కున్న సమస్యల్లా ఏదెను వనంలో ఆదాము అతని భార్యయైన హవ్వ మధ్య సంబంధం క్రమం తప్పడం వలన మొదలైంది. అంటే ఆదాము యొక్క భార్య అతనికి లోబడలేదు. దేవుడు ఆదాముతో చెప్పిన నిషిద్ధ ఫలాలను గురించిన హెచ్చరికను ఆదాము అతని భార్యతో చెప్పివుంటాడు (ఆది 2:16-17; 3:2-3). అయినా ఆమె భర్త చెప్పిన మాటను అనుసరించ లేదు. అంటే ఆ తినవద్దన్న ఫలాన్ని ఆమె తన భర్తకిచ్చి తినమని చెప్పడంలో ఒక విధంగా అతనిపై ఆమె తన అధికారాన్ని ప్రదర్శించింది (ఆది 3:6 చూడండి). ఈ విషయంలో ఆదాము ఆమెను నడిపించడం గాక, ఆమే ఆదామును నడిపించింది. దాని ఫలితం వినాశనం జరిగింది.

## సంఘం - ఒక కుటుంబానికి మాదిరి

కుటుంబాన్ని గూర్చి దేవుడుద్దేశించిన క్రమాన్ని సంఘం తప్పక అనుసరించి ఆయన ఉద్దేశ్యాన్ని రుజువుచేయాలి. నేను ఇంతకు పూర్వం చెప్పినట్టు సంఘ చరిత్రలో మొదటి మూడు వందల సం॥ల వరకు సంఘ సమాజాలు చిన్నవి. వారు గృహాలలో కూడుకొని దేవుని ఆరాధించేవారు. కుటుంబాలకు తండ్రులలాగే సంఘకాపరి, సంఘపెద్ద, అధ్యక్షులు సంఘం పట్ల వ్యవహరించేవారు. దేవునిచేత అభిషేకించబడిన సంఘ ఏర్పాటు, కుటుంబ వ్యవస్థను పోలి వుంటుంది. వాస్తవానికి దానిని ఒక ఆధ్యాత్మిక కుటుంబముగా పోల్చి చెప్పవచ్చు. కనుక

ఆ సంఘముపై స్త్రీ యాజమాన్యం ఆ సంఘంలోని వారికిని బయటి వారికిని తప్పుడు సందేశం అందిస్తుంది. గృహ సంఘంలో ఒక స్త్రీ సంఘ కాపరిగా/పెద్దగా/అధ్యక్షరాలిగా వుండి క్రమంగా బోధించడం ఆమె భర్త విధేయునిగా కూర్చొని ఆమె మాటలు వింటూ, ఆమె అధికారానికి లొంగి వుండడాన్ని వూహించండి. అలా జరిగినప్పుడు దేవుడేర్పరచిన క్రమానికి అది వ్యతిరేకంగా వుండి తప్పుడు మాదిరిని చూపిస్తున్నట్లు అవుతుంది.

పౌలు చెప్పినది కూడా ఇదే. పెద్దలకు వుండాలని ఆయన చెప్పే యోగ్యతలకివి చాలా సన్నిహితంగా వుంటాయి (1 తిమోతి 3:1-7). ఆ యోగ్యతలలో ఒకటి ఆ వ్యక్తి పురుషుడై వుండాలి. ఆ పెద్దలు సంఘంలో క్రమంగా బోధించే వారై వుండాలన్నది కూడా గమనించండి (1 తిమోతి 5:17). స్త్రీల ఉపదేశములను స్వీకరించవలెను మరియు వారు బోధించుటకు గాని లేదా పురుషులపై ఆధిపత్యం చేయుటకు గాని అనుమతించబడరు అని స్త్రీల గురించి పౌలు చెప్పిన మాటలు సంఘాన్ని సరైన క్రమములో వుంచుటకు చెప్పినవని స్పష్టంగా అర్థం అవుతోంది. స్త్రీ సంఘ కాపరిగా/పెద్దగా/అధ్యక్షురాలిగా పాత్ర వహించడం అనుచితమైన విషయమని పౌలు వివరిస్తున్నాడు.

అట్లని స్త్రీ/భార్య అయిన ఆమె భర్తకు విధేయురాలు కాకూడదని, ప్రార్థించకూడదని, ప్రవచించకూడదని, సంఘంతో పంచుకోడానికి క్లుప్తమైన బోధను పొందకూడదని లేక సంఘ కూడికలో సాధారణంగా మాట్లాడకూడదని అర్థం కాదు. స్త్రీ దేవుని క్రమాన్ని వుల్లంఘించక యింటి పనులు ఎలా చేసుకొంటూ వుంటుందో అలాగే సంఘంలోని పనులు కూడా దైవిక క్రమం తప్పకుండా చేస్తూవుండాలి. స్త్రీ ఇంటిలో ఏమి చేయకూడదో (భర్త మీద ఆధిపత్యం) అలాగే సంఘంలో కూడా చేయరానివి చేయకూడదు.

ఆ తర్వాత వచనాలను బట్టి పురుషుల్లాగే స్త్రీలు కూడా సంఘంలో పరిచారకులుగా సేవ చేయవచ్చు (1 తిమోతి 3:12). సంఘంలో పరిచారకులుగా లేక **సేవకులుగా** పని చేయడమంటే భార్యభర్తలకు మధ్య వుండే దైవిక క్రమాన్ని భంగపరచకూడదని భావం.

మిగతా లేఖనాలు ఏమి బోధిస్తున్నాయో వాటితో పౌలు 1తిమోతి 2:11-14లో చెప్పినదానికి అన్వయించుటలో ఇంతకంటే క్రమమైన విధానం నాకు మరొకటి లేదు. మిగతా లేఖనాలు వివరిస్తున్న సందర్భాలలో దేవుడు ఉపయోగించుకొన్న స్త్రీలలో కుటుంబాలలో సంఘంలో దేవుడభిషేకించిన క్రమాన్ని భంగ పరచిన వారెవ్వరూ లేరు. అక్రమమైన భార్యలుగా భర్తల మీద అధికారాన్ని ప్రదర్శించే మాదిరిని వారిలో ఒక్కరినీ చూడలేం. మళ్ళీ ఒకసారి చాలా కుటుంబాలు ఒక యింటిలో కూడుకొనడం వివాహమైన ఒక స్త్రీ ఆ కూడికకు బాధ్యురాలుగా వుండి, బోధిస్తున్నప్పుడు ఆమె భర్త ఆ కూడికలో వూరక కూర్చుండి ఆమె నాయకత్వానికి లొంగివుండడాన్ని ఊహించండి. ఇది దేవుని ఉద్దేశ్యం కాదు, ఇది కుటుంబ క్రమానికి వ్యతిరేకం.

అయిననూ ఇశ్రాయేలీయులలో దెబోరా న్యాయాధిపతిగా వుండినది, అన్నా క్రీస్తును గూర్చి పురుషులకు చెప్పినది, మేరి ఆమె స్నేహితురాండ్రు క్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి అపొస్తలులకు  చెప్పారు. వీరిలో ఎవరూ కూడా తప్పుడు సమాచారాన్ని చెప్పలేదు లేదా

కుటుంబంలో దేవుడు ఏర్పరచిన క్రమాన్ని అతిక్రమించి తప్పుడు మాదిరిని చూపలేదు. ఒక పద్ధతి ప్రకారం జరిగే సంఘ కూడిక సాటిలేనిదై ఒక ప్రత్యేకతను కలిగివుంటుంది. అలాంటి కూడికలో స్త్రీలు లేక భార్యలైన వారు ఎవరైనా సరే అధికారం చేస్తూ, క్రమంగా పురుషులకు, తమ భర్తలకు బోధిస్తూ వుంటే ఆ సంఘం ద్వార ఒక తప్పుడు సందేశం వెళ్ళే ప్రమాదం వుంది.

## ముగింపు

"పరిచర్యలో స్త్రీ అధికారంలో కొనసాగుతూ, దయార్ద్రహృదయురాలై, దేవుడు తన కిచ్చిన వరాలను ఉపయోగించి యితరులకు సేవ చేస్తూ వుండడంలో ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి? ఏ నీతి లేక నైతిక సిద్ధాంతాన్ని అది భంగపరుస్తోంది? అని మనలను మనం ప్రశ్నించుకొంటే - స్త్రీ పరిచర్య స్త్రీ పురుషులకు, భార్యాభర్తలకు మధ్య వున్న దైవిక క్రమమైన సంబంధాన్ని భంగపరచడమే అని త్వరలోనే మనం తెలుసుకోగలుగుతాం. మనం పరిశీస్తున్న "సమస్యాత్మకమైన లేఖనభాగాలు" రెండింటిలోనూ, వైవావిక స్థితిలోని దైవిక క్రమం సంఘంలో వుండాలని పౌలు కోరుకుంటున్నాడు.

ఆ విధంగా పరిచర్యలో స్త్రీలకు చాలా తక్కువ పరిమితులున్నాయి. అనేక వేల సంవత్సరాలుగా దేవుడు వారిని తన మహిమార్థం వుపయోగించుకొంటున్నాడు. దేవుని రాజ్య వ్యాప్తి కొరకు స్త్రీలు చేసిన అనేక సంఘటనలను గూర్చి లేఖనాలు వివరిస్తున్నాయి. వాటిలో కొన్నింటిని యిప్పటికే మనం చెప్పుకొన్నాం. యేసుకు సన్నిహిత స్నేహితులలో కొందరు స్త్రీలు వున్నారనే విషయం మనం మరచిపోకూడదు (యోహాను 11:5). ఆయన పరిచర్యకు స్త్రీలు ఆర్థికంగా బలపరిచారు (లూకా 8:1-3). ఈ విధంగా ఏ పురుషుని గూర్చి లేఖనం చెప్పడం లేదు. సమరయలోని బావి దగ్గర యేసుతో మాట్లాడిన స్త్రీ ఆయన్ను గూర్చి తన గ్రామస్తులతో చెప్పగా వారాయనను రక్షకునిగా నమ్మారు (యోహాను 4:28-30, 39 చూడండి). యేసు యెరూషలేము వీధుల గుండా సిలువను మోసుకొని వెళ్తుంటే స్త్రీలు ఏడ్చారు, కాని పురుషులు ఏడ్చారని బైబిలు చెప్పడం లేదు. ఇదేగాక యింకా యిలాంటి అనేక ఉదాహరణలు అనేకమంది స్త్రీలు పూనుకొని దేవుని పరిచర్యను నెరవేర్చడానికి వారిని ప్రోత్సహిస్తున్నాయి. స్త్రీల పరిచర్యలన్నీ మనకు అవసరం.

